www.siridaily.com
తెలుగు డిజిటల్ న్యూస్
# సిరి
...People Voice
శనివారం
04.01.2025
The Largest Readers Local Digital
email: siridailynews@gmail.com, facebook.com/siridailynews, x.com/siridailynews

## కాలువల నిర్మాణానికి సహకరించాలి

- గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం
- రెండుసార్లు ఎంపీగా గెలిచి బండి సంజయ్ అక్కన్నపేటకు రాలేదు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

7






## గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణ

- ఐఐటీ హైదరాబాద్ విద్యాసంస్థ కాదు.. ఆవిష్కరణలకు కేంద్రబిందువు
- ఐఐటీలు దేశ నిర్మాణానికి వేదికలు
- ఇప్పటివరకు 11,500 పరిశోధనా ప్రచురణలు, 320 పైగా పేటెంట్లు వచ్చాయి
- ఐఐటీ హైదరాబాద్ అభివృద్ధికి పునాది వేసింది వైఎస్ రాజశేఖర్ రెడ్డి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఆస్ట్రేలియా -ఇండియా క్రిటికల్ మినరల్ రీసెర్చ్ హబ్ వర్క్‌షాప్‌ను ప్రారంభించిన భట్టి

7

*ఐఐటీ హైదరాబాద్ ఒక విద్యాసంస్థ కాదని, ఆవిష్కరణలకు కేంద్రబిందువు అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రశంసల జల్లు కురిపించారు. ఐఐటీ కందిలో నిర్వహించిన హైదరాబాద్–ఆస్ట్రేలియా ఇండియా క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ హబ్ వర్క్ షాప్‌లో ఆయన మాట్లాడారు. ఇక్కడ ఆవిష్కరణలు, అద్భుతమైన పనితీరుకు ఐఐటీ హైదరాబాద్ చిరునామాగా మారిందని, తెలంగాణను గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తీర్చి దిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. **2030** నాటికి **2** వేల మెగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తే లక్ష్యంగా పెట్టుబడులు పెడతామని ఆయన చెప్పారు.*

*– సంగారెడ్డి, (సిరి న్యూస్)*



## మహిళల అభ్యున్నతికి పెద్దపీట

- మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగు కోసమే మహిళా శక్తి
- ఈ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాష్ట్ర సర్కార్
- గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి అమ్మాయి ఉన్నత చదువులు చదవాలి
- మహిళలు చదువుకుంటే కుటుంబంలో వెలుగులు
- ఇంటింటికీ మంచినీరు సరఫరా చేయాలనే సంకల్పం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

2

**రూ.44 కోట్లతో అమృత్ జల పథకం**

## ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు

టిప్పర్ల ద్వారా అక్రమంగా మట్టి రవాణా

- అటవీశాఖ అధికారులకు గ్రామస్తుల ఫిర్యాదు
- చర్యలు చేపట్టిన డిప్యూటీ రేంజ్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి



6



## సొసైటీ పేరుతో కబ్జాకు యత్నం

- ముత్తంగి గ్రామంలో అనుమతులు లేకుండా షెడ్డు నిర్మాణం
- అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌కు గ్రామస్తుల వినతి

6

## ఆదర్శమూర్తి సావిత్రి బాయి ఫూలే

- ఆడబిడ్డలకు అక్షరాన్ని పరిచయం చేసిన మహనీయురాలు
- నీలం మధు ముదిరాజ్
- చిట్కుల్‌లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

6



## రాజకీయ స్వార్థం కోసమే జమిలి ఎన్నికలు



6

- ఢిల్లీ ఎన్నికల్లో ప్రయోజనం కోసమే తెరమీదకు ఒకే దేశం.. ఒకే ఎన్నిక అంశం
- ఈ ఫార్ములా కేసులో అవినీతి జరిగితే త్వరగా విచారణ చేసి చర్యలు తీసుకోవాలి
- సీపీఎం పార్టీ కార్యాలయంలో పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు

# మహిళల అభ్యున్నతికి పెద్దపీట

## మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగు కోసమే మహిళా శక్తి



- ఈ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాష్ట్ర సర్కార్
- మహిళలు చదువుకుంటే కుటుంబంలో వెలుగులు
- రూ.44కోట్లతో అమృత్ జలపథకం
- ఇంటింటికీ మంచినీరు సరఫరా చేయాలనే సంకల్పం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా




**సంగారెడ్డి, జనవరి 3 (సిరి న్యూస్) :** సంగారెడ్డి పట్టణం లో పురపాలక శాఖ ఆద్వర్యం లో పట్టణం లో ఇంటింటికీ మంచినీరు సరఫరా చేయాలనే సంకల్పం తో 44 కోట్ల రూపాయలతో అమృత్ జల పథకాన్ని, మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి పథకాన్ని రాష్ట్రంలో చేపట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా షాపింగ్ కాంప్లెక్స్ ను, స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో మోడల్ ఇందిరమ్మ ఇండ్లకు శంఖుస్థాపన కార్యక్రమము , మహిళా శక్తి పథకంలో భాగంగా రాష్ట్రంలోని మొట్టమొదటి మహిళా పెట్రోల్ పంపును మంత్రి దామోదర్ రాజనర్సింహ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి లతో కలిసి ప్రారంభించారు .ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన మహిళా సమాఖ్య సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్నో పథకాలు చేపట్టినప్పటికీ మహిళల్లో అనుకున్న స్థాయిలో ఆర్థికంగా ఎదగలేకపోతున్నారన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వివిధ రంగాలలో పెట్టుబడులు పెట్టే స్థాయికి ఎదగాలన్నది ప్రభుత్వ ఉద్దేశం అన్నారు .అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి పథకాన్ని ఏర్పాటు చేసిందన్నారు. పథకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం మహిళ క్యాంటీన్ల ఏర్పాటు ,పెట్రోల్ పంపు ఏర్పాటు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు లాంటి పథకాలను చేపట్టిందన్నారు. మహిళా శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి అమ్మాయి ఉన్నత చదువులు చదవాలన్నారు మహిళలు చదువుకుంటే కుటుంబాల్లో పెను



మార్పులు సంబవిస్తాయన్నారు. దీంతో గ్రామాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. కుటుంబంలో మహిళలు చదువుకుంటే ఆర్థిక స్థిరత్వం కలుగుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు ప్రభుత్వ కాంట్రాక్టులు మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తాం అని మహిళలు ముందుకు వచ్చే విధంగా




ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు. అనంతరం కలెక్టరెట్ కార్యాలయాల లో 11 అంబులెన్సు వాహనాలకు మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం పెట్రోల్ పంపు, మహిళ షాపింగ్ కాంప్లెక్స్ మంజూరు చేసి వారి ఆర్థిక ఎదుగుదలకు సహకరించిన అధికారులకు ఈ సందర్భంగా ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల్లో ఇప్పటికే మహిళలకు ప్రభుత్వం 50% రిజర్వేషన్ కల్పించిందని రానున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ రానున్నట్లు ఎంపీ తెలిపారు దీంతో మహిళలు రాజకీయంగా కూడా రాణించే అవకాశం ఉందన్నారు. ఎమ్మెల్యేలు ఎంపీలుగా పోటీ చేయడానికి మహిళలు ఇప్పటి నుండే ముందుకు రావాలన్నారు. మహిళలు ఆత్మనూన్యతా భావం నుండి బయటపడాలన్నారు. టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి లు మాట్లాడుతూ జిల్లాలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం మహిళా శక్తి పథకంలో పెట్రోల్ పంపు షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం మహిళలకు ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు . సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ షాపింగ్ కాంప్లెక్స్, పెట్రోల్ బంక్ ఏర్పాటు ద్వారా మహిళల కలలు సహకారం అయిందన్నారు. గత ప్రభుత్వంలో అప్పటి మంత్రి హరీష్ రావు మహిళా సమాఖ్య షాపింగ్ కాంప్లెక్స్ కోసం రూ.75 లక్షలు మంజూరు చేసినట్లు, అప్పటి ప్రభుత్వం మంజూరు చేసిన 75 లక్షలకు అదనంగా 29 లక్షలు మహిళా సమాఖ్య ద్వారా ఖర్చుచేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడం గర్వించదగ్గ రాష్ట్రంలోనే మొదటి పెట్రోల్ పంపు తన సంగారెడ్డి నియోజకవర్గంలో మహిళ శక్తి పథకంలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ విజయలక్ష్మి ,కార్పోరేషన్ చైర్మన్లు , అదనపుకలెక్టర్ చంద్రశేఖర్ డిఆర్డిఓ జ్యోతి , ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి , ఇండియన్ ఆయిల్ కంపెనీ ప్రతినిధి రామ్ ఇప్పిలి , కార్పోరేషన్ చైర్మన్లు , సి డి సి చైర్మన్లు సంబంధిత అధికారులు , ప్రజా ప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు.




# విద్య, వైద్య రంగాల అభివృద్ధే ధ్యేయం

- సీఎస్ఆర్ నిధులను వినియోగించాలి
- అధికారులతో సమీక్షలో మంత్రి రాజనర్సింహ



**సంగారెడ్డి, జనవరి 3 సిరి న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, పరిశ్రమల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు , జిల్లాలోని వసతి గృహాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎస్ఆర్ నిధులను విద్య, వైద్య రంగాల అభివృద్ధి కోసం ప్రధానంగా వినియోగించాలని ఆదేశించారు. జిల్లాలో ఐదు క్లస్టర్ల పరిధిలో ప్రారంభించిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పరిశ్రమల యాజమాన్యాలు తమ బాధ్యతగా అభివృద్ధి పనులకు సహకరించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలలు, బాలబాలికల గురుకుల పాఠశాలలు, కాలేజీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.వసతి గృహాల పరిస్థితి, మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల సంఖ్య, హాస్టల్ భవనాల పరిస్థితి వంటి అంశాలను ప్రాధాన్యతగా చర్చించారు. వసతి గృహాల్లో తాగునీరు, ప్రభుత్వ వసతిగృహాల నిర్వహణ , ప్రయివేటు భవనాలలో నడుస్తున్న వసతి గృహాల నిర్వహణపై నివేదికలు సమర్పించాలాలని అధికారులను ఆదేశించారు . జిల్లాలోని వసతి గృహాల పనితీరు మెరుగుపరచుట హాస్టల్ బిల్డింగులు వివరాలు , మౌలిక సదుపాయాల కల్పన అద్దె భవనాలు ,సొంత భవనాలు వివరాలు వాటి రిపేర్లు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు . విద్యార్థుల సంఖ్య వివరాలు వసతి గృహాల నిర్వహణపై పాత కొత్త విద్యుత్, శానిటేషన్ వంటి మౌలిక అవసరాలను మెరుగుపరచాలని సూచించారు. సంక్షేమశాఖాధికారులు వసతి గృహాల నిర్వహణ నివేదికలను జిల్లా కలెక్టర్‌కు అందజేయాలని స్పష్టం చేశారు. వసతి గృహాల మెరుగుదల జిల్లాలో విద్యార్థుల అభ్యున్నతికి కీలకమని, ఈ పనులు సమయానుసారం పూర్తిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పరిశ్రమల శాఖ అధికారులు, విద్యాశాఖ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, పరిశ్రమల యాజమాన్యాలు ప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను

# వెంటనే విడుదల చేయాలి

**బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా**



**సంగారెడ్డి, జనవరి 3 (సిరి న్యూస్)** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి భాష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్‌లు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. పక్క రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్లో 20వేల రూపాయలు స్కాలర్షిప్ ఇస్తున్నారు. అదే కర్ణాటకలో 15 వేల రూపాయలు స్కాలర్షిప్ ఇస్తున్నారు, అధిక ధనిక రాష్ట్రమైన మన తెలంగాణ రాష్ట్రంలో కేవలం రూ.5500 ఇవ్వడం సిగ్గుచేన్నారు. , కావున వెంటనే స్కాలర్‌షిఫ్‌లను రూ. 5500 నుంచి 20వేలకు పెంచాలన్నారు. గురుకులాల్లో ఏడాదిలో 48మంది విద్యార్థులు చనిపోయినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదన్నారు. వేల కోట్లు ఖర్చుపెట్టి హైదరాబాద్ రాష్ట్రంలో ఫ్లైఓవర్స్, వాకింగ్ ట్రాక్స్ కడుతున్నారు, ఎవడు డిమాండ్ చేయకుండా, హైదరాబాదులో మూసి సుందరీ కరణ మీద 1,50,000 కోట్లు ఖర్చు పెట్టడానికి బడ్జెట్ ఉంటుంది కానీ కాలేజీ కోర్సులు చదివే 20 లక్షల మంది విద్యార్థులకు ఫీజు స్కాలర్షిప్ల బడ్జెట్ ఉండదా? కాంగ్రెస్ ప్రభుత్వము వచ్చి, పది నెలలు గడిచిన కూడా విద్యార్థుల స్కాలర్షిప్ ఇవ్వకుండా కమిషన్లు వచ్చే కాంట్రాక్టుల బిల్లు చెల్లించక పోవటంచాలా దారుణమన్నారు, కనీసం కొనసాగుతున్న స్కీములు కూడా బడ్జెట్ ఇవ్వడం లేదు, ఫీజులు బకాయిలు ప్రభుత్వం చెల్లించక పోవడంతో కాలేజీ లెక్చరర్లకు జీతాలు చెల్లించడం లేదన్నారు. అద్దె భవనాల కిరాయిలు, చెల్లించడంలేదన్నారు. ఈ కార్యక్రమంలోప్రదీప్ గౌడ్,రాకేష్ శ్యామ్ విద్యార్థులు, పట్నం మాణిక్యం ఫౌండేషన్ సభ్యులు,తది తరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి. ఆయన వెంట మండల పార్టీ ఉపాధ్యక్షుడు నర్సింలు యాదవ్, మాజీ సర్పంచ్ రాజు, నాయకులు గోపాల్ యాదవ్, మహేష్ యాదవ్, సంగారెడ్డి, గణేష్ తదితరులు ఉన్నారు. నారాయణ్ ఖేడ్, సిరి న్యూస్

# విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాలి

- ఎమ్మెల్యే రోహిత్‌కు వినతిపత్రం సమర్పించిన ఝూన్సీ, లింగాపూర్ గ్రామస్తులు
- స్పందించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్
- సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు ఆదేశాలు



**రామయంపేట, జనవరి 3 సిరి న్యూస్:** మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝూన్సీలింగాపూర్ గ్రామంలో వాటర్ సప్లయ్ బోర్లకు 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని,అదేవిధంగా గ్రామంలో ఉన్న వీధి దీపాల కొరకు 65 కె.వి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని, గ్రామంలో ఉన్న స్తంభాల వైర్లు క్రిందికి ఉండడం వల్ల విద్యుత్తు స్తంభాలు కొత్తగా లైన్లు ఏర్పాటు చేయడం గురించి గ్రామస్తులు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దృష్టికి సమస్యలు తీసుకెళ్లి వినతి పత్రం అందజేశారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ఝూన్సీలింగాపూర్ గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని విద్యుత్ సంబంధిత అధికారి ఎస్ ఈకి ఎమ్మెల్యే వెంటనే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం వినతి పత్రాన్ని తీసుకెళ్ళి విద్యుత్ ఎస్ ఈకి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయంలో స్పందించిన విద్యుత్ అధికారులు గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలను త్వరలో పరిష్కారం చేస్తామని తెలిపినట్లు గ్రామస్తులు వెల్లడించారు. ఈ వినతి పత్రం అందజేసిన కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు తేకుమట్ల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు టంటం మస్తాన్ బాబు యూత్ ఉపాధ్యక్షులు సుంకరి రవికుమార్ పాల్గొన్నారు.

# ప్రతి కూలీకి ఉపాధి కల్పించాలి

**అందుకనుగుణంగా ఉపాధి హామీ పనులు చేపట్టాలి: ఎంపీడీఓ శ్రీనివాస్**



**కౌడిపల్లి జనవరి 3 సిరి న్యూస్:** మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. గ్రామాలలో నిర్వహించను న్న ఉపాధి హామీ పనులు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ప్రతి కూలీకి ఉపాధి కల్పించే విధంగా ఉపాధి హామీ పనులు చేపట్టాలని సూచించారు.

# సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శనీయం

- పెద్ద శంకరంపేట ఎంఈఓ డి. వెంకటేశం
- ఘనంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం
- పలువురు ఉపాధ్యాయురాళ్లకు సన్మానం



**పెద్ద శంకరంపేట, జనవరి 3 సిరి న్యూస్:** భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శప్రాయమని పెద్ద శంకరం పేట ఎంఈఓ డి. వెంకటేశం అన్నారు. శుక్రవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి, మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు సిద్ధిరాములు, సిబ్బంది సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కు పితృ వియోగం

**పరామర్శించిన నర్సాపూర్ ఎమ్మెల్యే**



**శివంపేట్ జనవరి 3 సిరి న్యూస్:** శివంపేట మండల మాగదూంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అశోక్ తండ్రి సోము చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందినందున వారి అంత్యక్రియలకు హాజరై నివాళులర్పించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత. అనంతరం అశోక్‌ను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మారెడ్డి, శివంపేట్ తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ,మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ ,మండల పార్టీ ప్రచార కార్యదర్శి బిక్షపతి దొంతి గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా గ్రామ నాయకులు కత్తి గిరిబాబు శ్రీను సాబీర్ కైఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకునికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**రెజింతల్ దేవాలయ వార్షికోత్సవాలలో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి**




**నారాయణఖేడ్, జనవరి 3 సిరి న్యూస్:** జహీరాబాద్ నియోజకవర్గంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రేజింతల్ సిద్ధి వినాయక స్వామి వారి దేవాలయ వార్షికోత్సవాలలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కు దేవాలయ చైర్మన్ శాలువాతో సన్మానించడం జరిగింది. ఎమ్మెల్యే గారితో పాటు దేవాలయ కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.



# టమాట రైతు విలవిల

- భారీగా పడిపోయిన ధరలు
- పెట్టుబడి దక్కక రైతుల ఆందోళన
- దీంతో తెంపకుండా వదిలేస్తున్న రైతులు
- నవాపేట్ గ్రామంలో టమాట పంటకు నిప్పు పెట్టిన ఓ రైతు
- మార్కెట్‌కు తరలిస్తే కూలీల డబ్బులు మీద పడుతున్నాయి..
- మరో గత్యంతరం లేక పంటను తగులబెట్టానన్న రైతు హరిగౌడ్



***శివ్వంపేట, జనవరి 3 సిరి న్యూస్*** *ఆరుగాలం శ్రమించి, రూ. లక్షల ఖర్చు చేసి టమాటా సాగుచేస్తే కనీసం పెట్టుబడి రావడం లేదని టమాటా రైతులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. పంట చేతికొచ్చే సమయానికి ధరలు పతనమై రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు. తెగుళ్ల ప్రభావంతో దిగుబడులు తగ్గడం, అదే సమయంలో గిట్టుబాటు ధరలు లభించక అన్నదాతలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.*

టమాటరేటు భారీస్థాయిలో పడిపోవడంతో రైతులు పంట ను అమ్మలేక అలాగే వదిలేస్తు న్నారు. కిలో టమాట అమ్మితే రూపాయి కూడా రావ డం లేదన్న బాధతో ఓ రైతు తన పంటకు నిప్పు పెట్టాడు. మెదక్ జిల్లా శివ్వంపేట మండలంనవాపేట్ గ్రామానికి చెందిన హరిగౌడ్ పది హేనేం డ్లుగా నాలుగైదు ఎకరాల్లో టమాట సాగు చేస్తున్నాడు. ఈ సంవత్సరం నాలుగు ఎక రాల్లో పంట వేశాడు. పంట చేతికి వచ్చేటైంలో ధర పూర్తిగా పడిపోవడం, పెట్టుబడి కూడా చేతికి వచ్చే పరిస్థితి లేకపోవడంతో టమాటలు తెంప కుండా అలాగే వది లేశాడు. గురువారం తోట కు నిప్పు పెట్టి పూర్తిగా కాల్చివేశాడు. రైతు మాట్లా డుతూ టమాట తెంపితే రోజుకు 200 బాక్సులు వస్తా యని, మార్కెట్లో ఒక్కో బాక్స్ రూ.50 మాత్రమేపలుకుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.3 0 ఆటో కిరాయి పోను బాక్సు రూ.20 మాత్రమే మిగులుతుందని వాపోయాడు. టమాట తెంపి మార్కెట్‌కు తరలిస్తే కూలీల డబ్బులు మీద పడుతున్నాయని, మరో గత్యం తరం లేక పంటను తగులబె ట్టినట్లు తెలిపాడు. నవాపేట గ్రామం లో 25 మంది రైతులు సుమా రు 70 ఎక రాల్లో పంట సాగు చేయగా, పది మంది రైతు లు టమాటాలు తెంపకుండా అలాగే వదిలేశారు.

# ప్రేమ స్వరూపిని అమ్మ సావిత్రిబాయి

**నిమ్న జాతుల విద్యార్థులకు చదువు నేర్పిన మొదటి ఉపాధ్యాయురాలు:**
**తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్ యాదవ్ ఘనంగా**
**సావిత్రిబాయి జయంతి వేడుకలు నిర్వహించిన మల్లన్న టీం**



**మునిపల్లి, జనవరి 3 సిరి న్యూస్:** సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్ర వారం నాడు తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో మండలంలోని కంకోల్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. భారతదేశం సామాజిక వ్యవస్థలో అణగారిన వర్గాలకు విద్య నిషేధించబడిన కాలంలో.. విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి తన భర్త మహాత్మా జ్యోతిరావుపూలే అడుగుజాడల్లో నడిచి.. నిమ్న జాతుల విద్యార్థులకు చదువు నేర్పిన మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయిపూలే అని కొనియాడారు. అలాగే కుల మతాలకతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిని అమ్మ సావిత్రిబాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు తదితరు పాల్గొన్నారు.

# జీడిపల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటు



**జీడిపల్లి, జనవరి 3 సిరి న్యూస్:** ఆదివారం ప్రారంభించనున్న జిల్లా ఎస్పీసిరి న్యూస్, మనోహరాబాద్.మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం లోని జీడిపల్లి గ్రామంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ చేతుల మీదుగా గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆదివారం ప్రారంభించ నున్నారు. దొంగతనాల నివారణ, అపరిచితుల సంచారం తెలుసుకోవడం కోసం గ్రామానికి చెందిన దోమకొండ వెంకటరమణ, అనిత దంపతులు వాళ్ల కుటుంబ సభ్యులైన అనంతరాములు, విజయ ప్రసాద్, తల్లి మెట్టమ్మ ల జ్ఞాపకార్థం జీడిపల్లి గ్రామంలో 60, మధిర గ్రామమైన గొల్లగడ్డలో 8 సీసీ కెమెరాలు రూ .12 లక్షల ఖర్చుతో సొంతగా ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ తో పాటు ఏఎస్పీ, మహేందర్, తూప్రాన్ ఆర్డీఓ జయచంద్ర రెడ్డి, డి.ఎస్.పి సోమ వెంకటరెడ్డి, సీఐ రంగాకృష్ణ, స్థానిక తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఐ సుభాష్ గౌడ్ తో పాటు స్థానిక నాయకులు పాల్గొంటారని వెంకటరమణ తెలిపారు.

# హీరా చార్జింగ్ బ్యాటరీ షోరూం ప్రారంభం

**ప్రారంభించిన ఏఎస్సై రవీందర్ రెడ్డి**



రామాయంపేట జనవరి 3 సిరి న్యూస్ మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో హీరా చార్జింగ్ బ్యాటరీ షోరూం ప్రారంభించారు. దుబ్బాక చెందిన అన్వర్ అలీ మౌనిక రియాజ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన హీరా ఎలక్ట్రిక్ వెహికల్ షోరూం ను రామయంపేట ఏఎస్ఐ రవీందర్ రెడ్డి ప్రారంభించారు. అతి తక్కువ ధరలో 42 వేల నుండి 72,000 వరకు ధర కలిగి ఉందని, సుమారు 60 నుండి 70 కిలోమీటర్ల వరకు ప్రయాణం చేయ వచ్చని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో శేఖర్, కార్తీక్, మహేందర్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నా భూమిని కాజేయాలని కుట్ర

- అమ్మాలని ఒత్తిడికి తెస్తున్నారు
- సరిహద్దులు జరుపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు
- భూ బాధితుడు ఎంటి పరశురాములు ఆవేదన

***రామయంపేట జనవరి 3 సిరి న్యూస్*** *మెదక్ జిల్లా నిజాంపేట మండలంలో తన భూమిని అమ్మాలని పలుమార్లు ఒత్తిళ్లు చేస్తే అమ్మక పోవడంతో చుట్టుపక్కల ఉన్న ఇదరు రైతులు సరిహద్దులు ఉన్న గట్లు జరుపుకుంటూ భూభా గాన్ని తగ్గించే ప్రయత్నం చేయడంతో పాటు ఈ విధంగా అయినా అమ్మించే ప్రయత్నం చేస్తున్నారని నిజాంపేట మండలం రజకుపలి గ్రామానికి చెందిన రైతు పరశురాములు విలేకరులతో ఆవేదన వ్యక్తం చేశారు.*

ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ తనకు ఒక ఎకరం ఏడు గంటల భూమి నిజాంపేట రెవెన్యూ శివారు పరిధిలో ఉందని తెలిపారు. అయితే తన భూమి పక్కనే ఉన్న మరో ఇద్దరు రైతులు తరచూ భూమి చదును చేసుకుంటు న్నా మని ఉద్దేశంతో తన భూమిలోకి పద్దు దాటి రావడం జరుగుతుందని ఆయన ఆవే దన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఇలా జరిగితే గ్రామ పెద్దలతో పాటు అధికారుల తో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం కూడా జరిగిందని ఆయన తెలిపారు. అయిన ప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి ఫలితం లేదని బోరిన విలపించడం జరిగింది. అయితే తన భూమిపై కొందరు రియల్టర్లతో పాటు పక్కనే ఉన్న రైతులు కూడా కుట్ర పని తన భూమిని అం దించే ప్రయత్నాలు చేయడం జరుగు తుందని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ఎన్ని ఇబ్బందులు పెట్టిన తాను లొంగక పోవడంతో తరచు ఒడ్లు జరుపుకుం టూ తన భూమిని ఒక ఎకరం ఏడు గంటల భూమిని విస్తీర్ణం తగ్గిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఎవరికి చెప్పిన తన సమస్య పరిష్కారం కావడం లేద ని ఎవరు కూడా స్పందించడం లేదని పేద రైతు అయిన తనకు ఏమి చేయాలో అర్థం కావడం లేదని బోరున విలపించడం జరి గింది. తన భూమి విషయంలో ఇదే తరహా లో సమస్య పెరిగితే తనకు ఆత్మహత్య శరణ్య మని తన ఆశలని భూమిపైనే ఉన్నాయని రైతు పరిష రాములు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# మహిళల విద్యా ప్రధాత సావిత్రిబాయి పూలే

## ఆమె జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయం

- త్వరలోనే బిసి కమ్యునిటీ హాల్ భవనంకు నిధులు మంజూరు చేస్తాం
- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్
- సావిత్రి బాయికి నివాళులర్పించిన ఎమ్మెల్యే
- టిపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ..



*"గో గేట్ ఎడ్యుకేషన్" కవిత ద్వారా అణగారిన వర్గాలకు విద్యాభ్యాసం గొప్పతనాన్ని వివరిస్తూ ప్రోత్సహించిందన్నారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ప్రస్థానం ప్రారంభించిన ఆ మహనీయురాలు తర్వాత కాలంలో 17 పాఠశాలలను ప్రారంభించి మహిళా విద్యను ప్రోత్సహించిందని పేర్కొన్నారు. ఆమె సేవలను గుర్తించిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆమె జయంతి అయిన జనవరి 3వ తేదీని ప్రతి ఏట మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయం అని ఆయన అన్నారు.*

**మెదక్, జనవరి 3 సిరి న్యూస్:** మహిళల సమానత్వం కోసం వారి అభ్యున్నతి కోసం ఉద్యమం చేసిన సామాజిక విప్లవకారిణి, మహిళల విద్యా ప్రధాత సావిత్రిబాయి పూలే అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు.శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి ని పురస్కరించుకొని టి.ఎన్.జి.ఓ. భవనంలో బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు నోముల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా సావిత్రిబాయి పూలే మహిళలకు విద్యను సులభతరం చేసేందుకు విశేషంగా కృషి చేశారని అన్నారు.విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరికీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్, డిడబ్ల్యూఓ హైమావతి, బిసి కార్యదర్శి సుజాత, బిసి సంక్షేమ సంఘం నాయకులు అంకం చంద్రకళ, బొద్దుల క్రిష్ణ, భీమరి శ్రీనివాస్, శంకర్ గౌడ్, మల్లేశం, రమేశ్, సిద్దు తో పాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, బొజ్జ పవన్, న్యాయవాది జీవన్ రావ్, కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, దాయర లింగం, ఆవారి శేకర్, రాగి అశోక్, గోదల సాయి, మేడి మదుసూదన్, టిఎన్జిఓ సంఘం బాధ్యులు దొంతి నరేందర్, షమి, హఫీజ్ మోల్సాబ్, శేఖర్, సుప్రబాత్ రావ్, అమెర్, మన్సూర్, మైసన్, శ్రీకాంత్, ఉమర్ లతో పాటు తదితరులు పాల్గోన్నారు..బార్ అసోసియేషన్ భవనం కొరకు నిధులు మంజూరుకు విజ్ఞప్తి..మెదక్ విచ్చేసిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ కు మెదక్ బార్ అసోసియేషన్ సభ్యులు మెదక్ కోర్ట్ కాంప్లెక్స్ లో అసంపూర్తిగా ఉన్న బార్ అసోసియేషన్ (న్యాయవాదుల భవనం) కొరకు నిధులు మంజూరు చేయాలని మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె. సుభాష్ చంద్ర గౌడ్ , న్యాయవాదులు జీవన్ రావ్, పిడి ఆనందం రావ్, భీమరి గణేష్ లు వినతి పత్రాని అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నిధులను కేటాయిస్తానని హామినిచ్చారు.టిపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ..మెదక్ పట్టణానికి విచ్చేసిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ శుక్రవారం టిపిటిఎఫ్ కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ తో పాటు డైరీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం బాధ్యులు ఎమ్మెల్యేకు శాలువాతో సత్కరించారు.

## బయోలాజికల్ సైన్స్ రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్షను విజయవంతం

**ఈనెల 6, 7 తేదీలలో ఫలితాలు వెల్లడిస్తాం టీబీఎస్ఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొత్త మురళి**



**సంగారెడ్డి, జనవరి 3 సిరి న్యూస్:** తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని సైన్స్ సెంటర్ లో బయోలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్-2025 రాష్ట్రస్థాయి పోటీని శుక్రవారం నిర్వహించారు. గత నెల 18న జిల్లా స్థాయి లో విజేతలుగా నిలిచిన నలుగురు విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారు. ఈ పరీక్ష ఫలితాలు జనవరి 6,7 తేదీలలో వెల్లడిస్తా మని నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా టీబీఎస్ఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొత్త మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి బైండ్ల రామక్రిష్ణ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్ వెంకటేశ్వర్లు, అనుమతితో జిల్లా సైన్స్ అధికారి పోగుల సిద్ధారెడ్డి సహకారంతో టీబీఎస్ఎఫ్ సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంగా రెడ్డి లోని సైన్స్ సెంటర్ నందు విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. గత సంవత్సరం సైన్స్ టాలెంట్ టెస్టులో సంగారెడ్డి జిల్లాకు రాష్ట్రస్థాయిలో మూడో స్థానం సాదియా నౌషీన్ జడ్పీహెచ్ఎస్ మిర్జాపూర్ విద్యార్థినికి వచ్చిందన్నారు.

## పిల్లలకు చట్టలపైన అవగాహన ఉండాలి

- విద్యార్థులకు న్యాయ సహాయం అందిస్తాం
- విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జడ్జి
- విద్యార్థుల ఆహారం, వసతి సౌకర్యాలపై ఆరా



**సంగారెడ్డి, జనవరి 3 సిరి న్యూస్:** జాతియ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం శుక్రవారం బాలుర కోసం మహాత్మా జ్యోతి బా పూలే రెసిడెన్షియల్ పాఠశాల ,సదాశివపేట శాఖ, నలంద నగర్, సంగారెడ్డి నందు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ , మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహన ఉండాలన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించాలన్నారు. విద్యార్థులతో కలిసి జడ్జి భోజనం చేశారు వారికి అందించే ఆహార నాణ్యత ఎలా ఉందో తెలుసుకున్నారు. పిల్లలకు అందించే ఆహారం , వసతి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి దారిచూపిన మార్గదర్శి

**స్త్రీల విద్యకోసం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే**

**కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా గళమెత్తిన ఉద్యమకారిణి**

**యువజన కాంగ్రెస్ నాయకులు సాదుల పవన్ కుమార్**

**ఇమ్రాన్ నంగునూరులో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు**



**సిద్దిపేట, నంగునూరు , జనవరి 3 (సిరి న్యూస్ )** మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నంగునూరు మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బడే అశోక్, నాగేష్, రాజు, బడే నవీన్, యాదగిరి, బద్దుల అజయ్, బొజ్జ గోపి, కృష్ణ, దాసరి నర్సింలు, రాజయ్య, శంకరయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం

- సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడిన కలెక్టర్ వల్లూరి క్రాంతి
- జిల్లాలోని పలువురు మహిళా ఉపాధ్యాయులకు సన్మానం




**సంగారెడ్డి, జనవరి 3 (సిరి న్యూస్)** ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించింది. ఇక నుంచి ప్రతి సంవత్సరం జనవరి రాష్ట్ర వ్యాప్తంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పండుగలా నిర్వహించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లోజాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీ చంద్రశేఖర్ , డిఆర్ఓ శ్రీమతి పద్మజ , జిల్లా విద్యాధికారి ఎస్ వెంకటేశ్వర్లు సమగ్ర శిక్ష జిల్లా కోఆర్డినేటర్లు, జిల్లా సైన్స్ అధికారి జిల్లాలోని పలు పాఠశాలల నుంచి హాజరైన మహిళా ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. సంఘ సంస్కర్త , తొలి మహిళా గురువు సావిత్రిబాయి పూలే విద్యా రంగానికి చేసిన సేవలను కొనియాడారు. ఈసందర్భంగా జిల్లాలోని పలువురు మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించడం జరిగింది .జిల్లాలోని అన్ని పాఠశాలలలో ప్రభుత్వ ఆదేశానుసారం మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# రాజకీయ స్వార్థం కోసమే జమిలి ఎన్నికలు

- ఢిల్లీ ఎన్నికల్లో ప్రయోజనం కోసమే తెరమీదకు ఒకే దేశం.. ఒకే ఎన్నిక అంశం
- ఈ ఫార్ములా కేసులో అవినీతి జరిగితే త్వరగా విచారణ చేసి చర్యలు తీసుకోవాలి
- సీపీఎం పార్టీ కార్యాలయంలో పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ప్రెస్ మీట్

**సంగారెడ్డి, జనవరి 3 సిరి న్యూస్ :** రాజకీయ స్వార్థం కోసమే జమిలి ఎన్నికల కోసం బీజేపీ యత్నిస్తోందన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో ప్రయోజనం కోసమే ఒకే దేశం ఒకే ఎన్నికని బిజెపి తీసుకువస్తుందన్నారు. పార్లమెంట్ లో జమిలి బిల్లు పాస్ కాదని విషయం తెలిసినా హైలెట్ కావడం కోసమే బీజేపీ ప్లాన్ చేస్తుందన్నారు. ఈ ఫార్ములా కేసులో అవినీతి జరిగితే త్వరగా విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. జిమ్మిక్కుల కోసమే సావిత్రి బాయి పూలే జయంతిని ఉమెన్ టీచర్స్ డే గా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. మంత్రులు కస్తూర్బా ఉద్యోగుల సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారన్నారు. పంజాబ్ లో గత 39 రోజులుగా రైతులు ఉద్యమం చేస్తున్నారన్నారు. దలేవాల్ అనే రైతు నాయకుడు ఆస్పత్రిలోను నిరాహార దీక్ష చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల ఆందోళనలపై స్పందించకపోవడం దారుణమన్నారు. 2022లో జరిగిన ఉద్యమం సందర్భంగా కనీస గిట్టుబాటు ధర ఇస్తామని కేంద్రం చెప్పిందన్నారు. కానీ కేంద్రం ఇప్పటివరకు ఎటువంటి స్పష్టత ఇవ్వలేదన్నారు. కోర్టు కేంద్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిన ఎటువంటి ఉలుకుపాలుకు లేదన్నారు. కస్తూర్బాగాంధీ ఉద్యోగులు గత 25 రోజులుగా ఆందోళన చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే వారి డిమాండ్ లపై దృష్టి సారించాలన్నారు. కస్తూర్బా ఉద్యోగులను చర్చలకి పిలిచి ప్రభుత్వం మాట్లాడాలన్నారు.



# ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు

- టిప్పర్ల ద్వారా అక్రమంగా మట్టి రవాణా
- అటవీశాఖ అధికారులకు గ్రామస్తుల ఫిర్యాదు
- ర్యలు చేపట్టిన డిప్యూటీ రేంజ్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి
- టిప్పర్లు నడవకుండా చర్యలు
- అక్రమంగా మట్టి రవాణా చేస్తే కేసులు పెడతామని హెచ్చరిక

**మనోహరాబాద్, జనవరి 3 సిరి న్యూస్ :** అటవీ మార్గంలో ఉన్న రోడ్డు వెంట అక్రమంగా మట్టిని రవాణా చేస్తే కేసులు పెడతామని మనోహరాబాద్ అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి హెచ్చరించారు. గత 15 రోజుల క్రితం మండలంలోని రంగాయపల్లి గ్రామ శివారు లో ఉన్న పరంపోగు భూమిలో మట్టిని తోడి కొండాపూర్ గ్రామ శివారులో ఉన్న పారిశ్రామిక వాడలో నిర్మాణం అవుతున్న పరిశ్రమలకు మట్టిని తరలించడానికి కొంతమంది వ్యక్తులు సంబంధిత శాఖ అధికారుల నుండి అనుమతులు తీసుకొని మట్టిని రవాణా చేశారు. అధికారులు ఇచ్చిన అనుమతులకు విరుద్ధంగా ఇష్టానుసారంగా మట్టిని తవ్వడంతో సంబంధిత శాఖ అధికారులతో పాటు స్థానిక రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో ఇష్టానుసారంగా మట్టిని టిప్పర్ల ద్వారా రంగయ్యపల్లి, కొండాపూర్ గ్రామాల మధ్యలో ఉన్న అటవీ మార్గంలోని రోడ్డు వెంట మట్టిని రవాణా చేశారు. కొంతమంది గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో డిప్యూటీ రేంజ్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి స్పందించి అటవీ ప్రాంతంలో ఉన్న రోడ్డు వెంట అక్రమ మట్టి టిప్పర్లు నడవకుండా గత వారం రోజుల క్రితం రోడ్డుకు ఇరువైపులా కందకాలు తవ్వించారు. ఈ సందర్భంగా డిప్యూటీ రేంజ్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి




మాట్లాడుతూ గతంలో అటవీ మార్గంలో ఉన్న రోడ్డు వెంట కొంతమంది వ్యక్తులు మట్టి టిప్పర్లను నడిపించడంతో రోడ్డు వెంట ఉన్న చిన్న చిన్న చెట్లు ధ్వంసం అయ్యాయని తెలిపారు. అప్పట్లో కొన్ని కేసులు కూడా చేశామని తెలిపారు. ప్రస్తుతం అటవీ మార్గంలో ఉన్న రోడ్డు వెంట అక్రమంగా మట్టి టిప్పర్లు నడవకుండా కందకాలు తవ్వించామని తెలిపారు. ఎవరైనా కందకాలను పూడ్చి వేసి అక్రమంగా మట్టి టిప్పర్లను నడిపిస్తే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.



# ఆదర్శమూర్తి సావిత్రి బాయి పూలే

- ఆడబిడ్డలకు అక్షరాన్ని పరిచయం చేసిన మహనీయురాలు
- నీలం మధు ముదిరాజ్
- చిట్కుల్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**పటాన్ చెరువు జనవరి 3 సిరి న్యూస్ :** మహిళల సమానత్వం కోసం వారి అభ్యున్నతి కోసం ఉద్యమం చేసిన సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా సావిత్రి బాయి పూలే మహిళలకు విద్యను సులభతరం చేసేందుకు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. ఆమె "గో గేట్ ఎడ్యుకేషన్" కవిత ద్వారా అణగారిన వర్గాలకు విద్యాభ్యాసం గొప్పతనాన్ని వివరిస్తూ ప్రోత్సహించిందన్నారు.మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ప్రస్థానం ప్రారంభించిన ఆ మహనీయురాలు తర్వాత కాలంలో 17 పాఠశాలలను ప్రారంభించి మహిళా విద్యను ప్రోత్సహించిందని తెలియజేశారు. ఆమె సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆమె జయంతి అయిన జనవరి 3వ తేదీని ప్రతి ఏట మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరికీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలిపారు.



*సంగారెడ్డి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి*

*నారాయణఖేడ్ (సిరి న్యూస్)*

# సొసైటీ పేరుతో కబ్జాకు యత్నం

- ముత్తంగి గ్రామంలో అనుమతులు లేకుండా షెడ్డు నిర్మాణం
- అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌కు గ్రామస్తుల వినతి

**పటాన్ చెరు, జనవరి 3 సిరి న్యూస్ :** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి గ్రామంలో కొందరు వ్యక్తులు సొసైటీ పేరుతో చేపట్టిన నిర్మాణమును వెంటనే తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. సొసైటీ పేరుతో నిర్మించిన అక్రమ కట్టడాన్ని తొలగించాలంటూ శుక్రవారం ముత్తంగి గ్రామస్తులు రాజేష్, దత్తు, సాయి, సురేష్ ల తో పాటు గ్రామస్తులు తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని1 ముత్తంగి గ్రామ పరిధిలోని గాయత్రి నగర్ కాలనీలో 296లో గల ఖాళీ స్థలంలో కొంతమంది వ్యక్తులు సొసైటీ పేరుతో అక్రమంగా షెడ్డు ను నిర్మించడం జరిగిందన్నారు. గ్రామ పంచాయితీ నుంచి గాని, మున్సిపాలిటీ నుంచి గాని ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే అక్రమంగా నిర్మించడం జరిగిందన్నారు. కొందరు వ్యక్తులు సొసైటీ పేరుతో ఈ స్థలాన్ని కబ్జాకు ప్రయత్నం చేస్తున్నారన్నారు.



మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే అక్రమ నిర్మాణాన్ని తొలగించడంతోపాటు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సురేష్, నందు, ప్రవీణ్, కుమార్, నరేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాలువల నిర్మాణానికి సహకరించాలి

- గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నా
- ఈ ప్రాజెక్టు సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి ఉత్తమ్ హామీ



**అక్కన్నపేట, జనవరి 3 సిరి న్యూస్:** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. ఈసమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టుల నుండి కాలువల నిర్మాణం కోసం అందరూ పెద్ద మనసుతో సహకరించాలన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ నిర్వాసితులతో మాట్లాడి వారిని బుజ్జగించైన సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తున్నానన్నారు. ఈ ప్రాజెక్టులో నీళ్లు నింపడం, కాలువల నిర్మాణం, భూనిర్వాసితుల సమస్యల పరిష్కారం మార్చి తర్వాత చేద్దామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. రెండుసార్లు ఎంపీగా గెలిచిన కేంద్రమంత్రి బండి సంజయ్ అక్కన్నపేట మండలానికి ఒక్కసారి కూడా రాలేదన్నారు. ఏమి అభివృద్ధి చేయలేదన్నారు. అక్కన్నపేట మండల కేంద్రం ఏర్పాటు చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం మండలంలో ఏమీ అభివృద్ధి చేయలేదన్నారు. గెలిచిన సంవత్సరంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేలా ప్రతి కార్యకర్త ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు.



మాజీ మంత్రి, సిద్ది పేట ఎమ్మెల్యే హరీష్ రావుని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడి. ఆయన వెంట మండల పార్టీ ఉపాధ్యక్షుడు నర్సింలు యాదవ్, మాజీ సర్పంచ్ రాజు, నాయకులు గోపాల్ యాదవ్, మహేష్ యాదవ్, సంగారెడ్డి, గణేష్ తదితరులు ఉన్నారు.
– నారాయణ్ ఖేడ్, సిరి న్యూస్




# గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణ

- ఐఐటీ హైదరాబాద్ విద్యాసంస్థ కాదు.. ఆవిష్కరణలకు కేంద్రబిందువు
- ఐఐటీలు దేశ నిర్మాణానికి కీలక వేదికలు
- ఇప్పటివరకు 11,500 పరిశోధనా ప్రచురణలు, 320 పైగా పేటెంట్లు వచ్చాయి
- ఐఐటీ హైదరాబాదు అభివృద్ధికి వైయస్ రాజశేఖర్ రెడ్డి పునాది వేశారు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఆస్ట్రేలియా-ఇండియా క్రిటికల్ మినరల్ రీసెర్చ్ హబ్ వర్క్‌షాప్‌ను ప్రారంభించిన భట్టి

### గ్రీన్ ఎనర్జీ పాలసీ రూపొందించడంలో ఈ వర్క్ షాప్ సహకారం అనివార్యం..

ఈ ఆస్ట్రేలియా-ఇండియా క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ హబ్, మోనాష్ యూనివర్సిటీ సహకారంతో చేపట్టిన కార్యక్రమాలు, తెలంగాణ, భారతదేశానికి మాత్రమే కాదు, ప్రపంచానికి కూడా కీలకమైనవి అని భట్టి విక్రమార్క అన్నారు.తెలంగాణలో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ రూపొందించడంలో ఈ వర్క్ షాప్ సహకారం అనివార్యంగా అవసరమవుతుందని చెప్పారు.పండిట్ నెహ్రూ ఐఐటీలను ఆధునిక భారతదేశ దేవాలయాలుగా అభివర్ణించారని, సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వారా పేదరికం, అసమానతలపై పోరాటం చేయడానికి వీటి అవసరాన్ని గుర్తించారని వివరించారు.

***సంగారెడ్డి, జనవరి 3 సిరి న్యూస్:*** ఐఐటీ హైదరాబాద్ ఒక విద్యాసంస్థ కాదని, ఆవిష్కరణలకు కేంద్రబిందువు అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రశంసల జల్లు కురిపించారు. ఐఐటీ కందిలో నిర్వహించిన హైదరాబాద్-ఆస్ట్రేలియా ఇండియా క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ హబ్ వర్క్ షాప్‌లో ఆయన మాట్లాడారు.ఇక్కడ ఆవిష్కరణలు, అద్భుతమైన పని తీరుకు ఐఐటీ హైదరాబాద్ చిరునామాగా మారిందని, ఈ సంస్థ కలల కర్మాగారమని పేర్కొన్నారు.. ఐఐటీ హైదరాబాద్‌లో ఇప్పటివరకు 11,500 పరిశోధనా ప్రచురణలు, 320 పైగా పేటెంట్లు, స్టార్టప్‌ల ద్వారా ఏకంగా రూ.1,500 కోట్ల ఆదాయం పొందిందని, ఇది చాలా అభినందనీయమైన మార్పు అని ఆయన వ్యాఖ్యానించారు. ఐఐటీలు కేవలం విద్యా సంస్థలుగా మాత్రమే కాకుండా, దేశ నిర్మాణానికి కీలక వేదికలుగా కూడా పనిచేస్తున్నాయని భట్టి విక్రమార్క తెలిపారు.

### ఐఐటీ హైదరాబాదు అభివృద్ధికి వైయస్ రాజశేఖర్ రెడ్డి పునాది..

ఐఐటీ హైదరాబాదు అభివృద్ధికి ముఖ్యమైన పాత్ర పోషించిన ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో ఈ సంస్థ పునాది వేసినట్లు చెప్పారు.ఆయన నేతృత్వంలో ఐఐటీ హైదరాబాదు మొదలుపెట్టడం, తెలంగాణలో ఖనిజాల అన్వేషణ, మైనింగ్ పద్ధతుల పునర్నిర్మాణం కోసం ప్రభుత్వానికి ముందడుగు వేయించడం అవసరం అని తెలిపారు.క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీకి సంబంధించి ప్రభుత్వానికి పరిశోధనతో కూడిన చర్యలు ప్రాధాన్యం ఇవ్వడం, ఈ ఖనిజాలు హరిత ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు.సోలార్ ప్యానెల్స్, విండ్ టర్బైన్లు, ఎలక్ట్రిక్ వాహనా లు, బ్యాటరీలు వంటి వాటి నిర్మాణానికి ఈ ఖనిజాలు అవసరమవుతాయన్నారు.

### గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా తెలంగాణ..

తెలంగాణను గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తీర్చి దిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. 2030 నాటికి 2 వేల మెగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తే లక్ష్యంగా పెట్టుబడులు పెడతామని ఆయన చెప్పారు. ఫ్లోటింగ్ సోలార్‌పై కూడా ఇన్వెస్ట్‌మెంట్లు పెడతామని ఆయన వెల్లడించారు.గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీ భవిష్యత్తులో ఇంధనంగా భావిస్తున్నామని, ఆవిష్కరణల ప్రోత్సాహానికి, సుస్థిరతకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు చెప్పారు.ఈ ఆలోచనలు పరిశ్రమలు, ఆర్థిక వ్యవస్థలను పునర్నిర్మించడంలో కీలకంగా నిలుస్తాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.